
# నవ్వితే నవ్వండి!



- సేకరణ : వాసంతి మాఘుపు.

### మేమెవరో తెలుసా?

ఒక పోలీసు అధికారి సివిల్ డ్రెస్‌లో డ్యూటీ చేస్తూ, బస్టాప్‌లో అమ్మాయిలను ఏడిపిస్తున్న కొంతమంది యువకులను హెచ్చరించడానికి వెళ్ళాడు.

**అధికారి** : ఏమయ్యా! ఎందుకు అలా అల్లరి చేస్తున్నారు?

**యువకులు** : నీవెవరయ్యా! పెద్ద చెప్పొచ్చావ్! పోయి నీ పని చూసుకోరాదూ!

**అధికారి** : ఎవరితో మాట్లాడుతున్నారో తెలుసా?

**యువకులు** : ఎవరో చెప్పకుండా ఎలా తెలుస్తుంది?

**అధికారి** : ఈ ఏరియా ఎస్. ఐ. ని.

**యువకులు** : అయితే మేమెవరిమో తెలుసా?

**అధికారి** : తెలియదు.

**యువకులు** : (ముక్త కంఠంతో!) పదండ్రా! పరిగెట్టండి!!

**అధికారి** : (ఊహించని పరిణామానికి తత్తర పడుతూ) ???

*** *** ***

### ప్రకటన!

**మొదటి వ్యక్తి** : మా కుక్క తప్పిపోయింది.

**రెండవ వ్యక్తి** : పేపర్లో ప్రకటన ఇస్తే సరి!

**మొదటి వ్యక్తి** : దానివల్ల ప్రయోజనం ఏముంటుంది? మా కుక్కకి చదవడం రాదు!

### అగ్గిపుల్ల!

**కొడుకు** : ఈ అగ్గిపుల్ల వెలగదు.

**తండ్రి** : ఏం? ఎందుకని?

**కొడుకు** : ఏమో! ఇందాక వెలిగింది. మళ్ళీ వెలగడం లేదు!

*** *** ***

### మెదడు

**మొదటి విద్యార్థి** : మెదడు లేకుండా ఎన్ని సంవత్సరాలు బ్రతకవచ్చు?

**రెండవ విద్యార్థి** : నీ వయస్సెంత?

**మొదటి విద్యార్థి** : ?#ళ&*?

### తలనొప్పి

**వసంత** : మీకు తలనొప్పి వస్తే ఏమి చేస్తారు?

**యశోద** : మా అబ్బాయిని ఆడుకోడానికి బయటికి పంపిస్తాను.

**వసంత** : ఆ( !

ఇండియన్ ఎయిర్‌లైన్స్ బుకింగ్ ఆఫీసులో బుకింగ్ క్లర్క్ కి ఫోన్ రింగవుతున్నాది. రిసీవరు ఎత్తి ...

**బుకింగ్ క్లర్క్** : హలో!

**అవతలి కంఠం** : ఇండియన్ ఎయిర్‌లైన్స్ కౌంటరేనాండీ?

**బుకింగ్ క్లర్క్** : అవునండి. మీకు ఏమి కావాలి?

**అవతలి కంఠం** : బొంబాయి నుండి అమృతసర్ వెళ్ళడానికి ఎంతసేపు పడుతుంది?

**బుకింగ్ క్లర్క్** : ఒక్క నిమిషం! ('చూసి చెబుతాను' అనే లోపే ధన్యవాదములు తెలుపుతూ ఫోన్ కట్టయింది.)

*** *** ***

## చెస్

**మొదటి వ్యక్తి** : ఎందుకు విచారంగా ఉన్నావు?

**రెండవ వ్యక్తి** : ఈ రోజు నేను విశ్వనాథన్ ఆనంద్ తో చెస్ ఆడేను తెలుసా?

**మొదటి వ్యక్తి** : అయితే విచారమెందుకు? ఓడిపోయావనా?

**రెండవ వ్యక్తి** : కాదు. "నేను ఆడను, మీ అంత బాగా నేనాడలేన"ని చెప్పాను. "పోనీ నేను ఎడమ చేత్తోనే ఆడతాను. సరేనా" అన్నాడు. అయినా ఓడిపోయాను.

**మొదటి వ్యక్తి** : అక్కడే పప్పులో కాలేసావు. అతను ఎడమచేతి వాటం వాడనుకుంటా!

*** *** ***

## ఆర్డర్!

**జడ్జ్** : ఆర్డర్! ఆర్డర్!!

**సాక్షి** : ఒక వెజిటబుల్ పిజ్జా!, కోక్ ప్లీజ్!

**జడ్జ్** : 

## పిల్లలు

**డాక్టర్** : ఏమిటండి మీ సమస్య?

**ఓ భర్త** : డాక్టర్! ఆడవాళ్ళు 35 తర్వాత పిల్లల్ని కనవచ్చా?

**డాక్టర్** : 35 మంది చాలదటయ్యా! ఇంకానా?

*** *** ***

**తల్లి** : కన్నా! నిద్రలేవరా! స్కూలు కెళ్ళాలి.

**కొడుకు** : నేను స్కూలు కెల్లనే అమ్మ! బోర్ కొడుతోంది. పైగా అంతా అల్లరి మూక!

**తల్లి** : అలా అనకురా! నువ్వు స్కూలుకి వెళ్ళలి.

**కొడుకు** : నే వెళ్ళలేనే. నన్ను వాళ్ళు పట్టించుకోవడం లేదు. పైగా బెదిరిస్తున్నారు.

**తల్లి** : లేదు నాన్నా! నువ్వు స్కూలుకి వెళ్ళకపోతే ఎలా?

**కొడుకు** : వెళ్ళకపోతే ఏమవుతుందేమిటి? అసలు ఎందుకెళ్ళాలే?

**తల్లి** : నువ్వు స్కూలు హెడ్ మాస్టరువి గనుక!

*ఈసారికి ఇంతే! మళ్ళీ వచ్చే సంచికలో మరికొన్ని!!*